ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.0
కనిష్ఠం 23.4

ANDHRAJYOTHY

సూర్యాపేట

5

శనివారం 10 ఆగస్టు 2024

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	587.70 (305.9222)	4,13,660	3,06,090
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.55 (3.58)	289.35	92.70
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	167.78 (35.28)	2,30,195	2,42,278

చికెన్ ధరలు | లైవ్ : రూ.110 | డ్రెస్ : రూ.150 | స్కిన్‌లెస్ : రూ.180

సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ (రక్షణగోడ) కూలిన ఘటనపై రాజకీయ దుమారం చెలరేగుతోంది. హైదరాబాద్ మహానగరానికి వేసవిలోనూ తాగునీటినందించే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును హడావిడిగా చేపట్టడం వల్లే ప్రాజెక్టు పనుల్లో డిజైన్ లోపాలు, నాణ్యత లోపించి ప్రమాదానికి దారితీసిందని అధికార కాంగ్రెస్ విమర్శిస్తోంది. గోడకూలిందీ, పనులు జరుగుతున్నదీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనేనని, ఈ ప్రభుత్వానికి, పెద్దలకు అవగాహనరాహిత్యమే ప్రమాదానికి కారణమని బీఆర్ఎస్ ప్రతివిమర్శలు చేస్తోంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)



నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద పంప్‌హౌస్‌లో నీటమునిగిన రక్షణ గోడ

సుంకిశాలపై రాజకీయ దుమారం

ప్రాజెక్టే అనవసరంగా చేపట్టారని విమర్శిస్తోన్న కాంగ్రెస్ » బాధ్యత వహించకుండా తప్పించుకునేందుకే ఈ వాదన చేస్తున్నారని బీఆర్ఎస్ కౌంటర్

హైదరాబాద్ మహానగరానికి తాగునీటిని అందించే ఈ పథకంపై మొదటి నుంచి వివాదాలే ముసురుకున్నాయి. ఈ పథకమే వద్దని 1994లో ప్రజలు ఆందోళనలు చేయడం వల్లే ఇటు నల్లగొండ జిల్లా రైతాంగానికి సాగునీరు, తాగునీటితోపాటు, హైదరాబాద్‌కు తాగునీటిని అందించేందుకు ఎస్ఎల్‌బీసీకి సమాంతరంగా అప్పట్లో ఏఎమ్మార్పీ లిఫ్టును చేపట్టామని, దాన్నుంచి ఇస్తున్న నీటితో హైదరాబాద్‌కు సరిపడా తాగునీరందుతోందని, కేవలం కమీషన్ల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే సుంకిశాల ప్రాజెక్టును వేసవిలో నీటికొరత పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెరమీదకు తెచ్చిందని బలంగా ఆరోపిస్తుండడం తాజాగా చర్చకు దారితీసింది.

సాగర్ ప్రాజెక్టులో నీరు తగ్గితేనే మళ్లీ పనులు ముందుకు

సుంకిశాల ప్రాజెక్టు పనులు దాదాపు 70శాతం పూర్తవగా, ఇంకా 30శాతం పెండింగ్‌లో ఉన్నాయి. కీలకమైన మిడ్ టన్నెల్ పంపుహౌస్ తాజాగా గోడకూలిన ఘటనతో నీటమునిగింది. ఈ పనులు మళ్లీ మొదలవ్వాలంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం పూర్తిగా తగ్గాల్సి ఉంటుందని, దాదాపు ఫిబ్రవరి వరకు పనులు చేపట్టడం కష్టమేనని తెలుస్తోంది. అయితే సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీ, ఇంజనీర్లు మాత్రం రెండు నెలల్లో పనులు పునః ప్రారంభిస్తామని చెబుతున్నారు. తాజాగా ఆగస్టు 1న జరిగిన ప్రమాదంలో సుంకిశాల ప్రాజెక్టులో రెండో పంపుహౌస్ రిటైనింగ్ వాల్ కూలి న ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. కానీ గోడ కూలిపోవడంతోపాటు, దాంట్లో ఉన్న యంత్రాలు, పంపులు నీటమునిగాయి. నాగార్జునసాగర్‌లో నీటిమట్టం తగ్గితే తప్ప ఈ పంపుహౌస్‌లోకి వచ్చేనీటిని ఆపలేరు. ఇంజనీర్లు పేర్కొంటున్న ప్రకారం..

ఇక్కడ ప్రతిపాదించిన మూడు టన్నెళ్లలో మిడ్‌టన్నెల్ పనులు పూర్తి చేసేందుకు పనులు చేపట్టారు. దీంట్లో భాగంగా సంప్ వైపు టన్నెల్ పై గేటు ఏర్పాటు చేశారు. రిజర్వాయర్ వైపు మట్టిని తొలిచారు. అదే సమయంలో రక్షణగోడల నడుమ టై బీమ్ అనుసంధాన పనులు, మధ్య టన్నెల్ కోసం గేట్ బిగింపు పనులు కొనసాగిస్తున్న క్రమంలోనే ఆ పనులు పూర్తి కాకముందే రిజర్వాయర్‌కు భారీగా వరద ప్రవాహం రావడంతో టన్నెల్‌లోకి వరద ఉధృతి వచ్చింది. దీంతో టన్నెల్ గేటు కొట్టుకుపోవడమే కాకుండా, దానికి అనుసంధానమైన సైడ్‌వాల్ (రక్షణగోడ) కూలిపోయింది. రిజర్వాయర్ సంప్ పూర్తిస్థాయిలో నీటితో నిండిపోయింది. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం తప్పింది. అయితే ఈ ప్రమాదంతో సుమారు రూ.20కోట్ల వరకు ఆస్తినష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రూ.20కోట్ల విలువైన పనులు మళ్లీ చేపట్టాల్సి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాద నష్టం పూర్తిగా కాంట్రాక్ట్ సంస్థే భరిస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

కమీషన్ల కోసమే ప్రాజెక్ట్ నిర్మాణం

ఏఎమ్మార్పీ అక్కంపల్లి రిజర్వాయర్ నుంచే హైదరాబాద్‌కు సరిపడా మంచినీరు సరఫ రా అవుతుందని, సుంకిశాల ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే చేపట్టిందని మంత్రులు, కాంగ్రెస్‌నేతలు విమర్శిస్తున్నారు. శుక్రవారం ప్రాజెక్టును సందర్శించిన సమయంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. తాను ఈపథకం చేపట్టిన సమయంలోనే ఇది అనవసరమని అప్పటి ప్రభుత్వానికి సూచించానని, సాంకేతికంగానూ ఇది సరైన డిజైన్ కాదని సుఖేందర్‌రెడ్డి స్పష్టంచేయడం గమనార్హం. ఎన్నికలకోసం హడావిడిగా పనులు చేయించి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని మంత్రులు, చైర్మన్ ప్రశ్నించారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం, అధికారులు చెప్పినట్లు వినకుండా ఆగమాగంగా గేట్లు పెట్టాలని ఒత్తిడి చేయడం వల్లే ప్రమాదం జరిగిందని విమర్శించారు. మొత్తంగా మొదటినుంచి వివాదాలతో ఉన్న ఈ ప్రాజెక్టు తాజాగా గోడకూలిన ప్రమాదంతో మరోసారి రాజకీయ దుమారానికి కారణమైంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తే, సుంకిశాల ప్రాజెక్టు అవసరమే లేదని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎస్ఎల్‌బీసీ సొరంగంపై కనీస దృష్టి పెట్టలేదని, సుంకిశాలకు వెచ్చించిన సొమ్ము ఎస్ఎల్‌బీసీకి కేటాయించినట్లయితే ఇటు నల్లగొండ కు సాగు, తాగునీటితోపాటు, ఏఎమ్మార్పీ ద్వారా హైదరాబాద్ కు తాగునీటికి ఢోకాలేకుండా పోయేదని కేసీఆర్ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై చూపిన వివక్షవల్లే ఈ దుస్థితి తలెత్తిందని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు విమర్శిస్తున్నారు.



ప్రాజెక్ట్ వద్ద మంత్రి ఉత్తమ్, శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

లక్ష తులసీ దళ పూజ



8

బదరీనారాయణస్వామి తారునక్షత్రం (పుట్టినరోజు) పురస్కరించుకొని సూర్యాపేటలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి చేసిన లక్ష తులసీ దళ పూజలు

వేధింపుల ఆరోపణలతో చింతలపాలెం

ఎంపీడీవో బదిలీ

మేళ్లచెర్వు, ఆగస్టు 9 : చింతలపాలెం ఎంపీడీవో తుమ్మల పవన్‌కుమార్‌ను బదిలీ చేస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని గ్రామకార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో పవన్‌కుమార్ సమన్వయ లోపంతో పాటు వేధింపుల ఆరోపణలతో ఆయన్ను బదిలీ చేశారు. తమను వేధిస్తున్నారని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది జూన్ 29న, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామకార్యదర్శులు ఈ నెల 2న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మూకుమ్మడిగా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఎంపీడీవో పవన్‌కుమార్‌ను జాజిరెడ్డిగూడెంకు బదిలీచేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా అక్కడి ఎంపీవో ఎన్ భూపాల్‌రెడ్డికి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్), ఆగస్టు 9 : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిస్థాయిలో కాలేదన్నారు. మంత్రులు జల్సాలకే పరిమితమై రాష్ట్ర అభివృద్ధిని మరిచినట్లు కనబడుతోందన్నారు. ప్రాజెక్టుల్లో నీటినిల్వపై కేబినెట్ సబ్‌కమిటీ వేయడం విచిత్రంగా ఉందన్నారు. రేషన్‌కార్డుల అర్హుల నిర్ణయానికి సబ్‌కమిటీ అనాలోచిత నిర్ణయమన్నారు. కాళేశ్వరం పంపుహౌస్ నుంచి నీటిని పంపింగ్ చేసి రైతుల కు నీరు అందించాలన్నారు. సుమారు 140 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వానికి పట్టింపులేదని విమర్శించారు. రాష్ట్రంలో ఒక్క ఎకరం ఎండిపోయినా ప్రభుత్వానిదే బాధ్యతన్నారు. రైతాంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. హెలికాప్టర్‌లో విహారయాత్రలు మాని ప్రాజెక్టుల పర్యటనలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వల్ల యాసంగిలో పొలాలు ఎండిన మాదిరే ప్రస్తుత వానాకాలంలోనూ పొలాలు ఎండిపోయే పరిస్థితి. కన్నెపల్లి పంపుహౌస్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, సమీక్ష చేసి ఎత్తిపోతల మొదలు పెట్టకపోతే రైతులకు ద్రోహం చేసినట్లు అవుతుందన్నారు.

హామీలపై నిలదీసే హక్కు ప్రజలకుంది

ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీసే హక్కు ప్రజలకు ఉందని ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో సకాలంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేవని, ప్రస్తుత కాంగ్రెస్ పాలన లో జాప్యం జరుగుతోందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తాహేర్‌పాషా, భాషా, నాయకులు ఆకుల లవకుశ, బత్తుల జానీయాదవ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, జూలకంటి జీవన్‌రెడ్డి, తూడి నర్సింహారావు, కొణతం సత్యనారాయణరెడ్డి,సుదీర్‌రావు, రౌతు నర్సింహారావు, నెమ్మాది బిక్షం, జీడిబిక్షం నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ గౌతమ్



హుజూర్‌నగర్‌లో మోడల్ కాలనీ ఇళ్లను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

హుజూర్‌నగర్, ఆగస్టు 9 : మోడల్ కాలనీ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పీవీ గౌతమ్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. శుక్రవారం పట్టణంలో రూ.75 కోట్లతో పునర్నిర్మాణం చేస్తున్న మోడల్ కాలనీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీల సంఖ్య పెంచాలన్నారు. అవసరమైతే ప్రతి రోజూ 1000మంది కూలీలను పెట్టుకుని పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో నాణ్యతా లోపాలుంటే సహించబోమన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న మోడల్‌కాలనీ ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. రాష్ట్రంలోనే హుజూర్‌నగర్ మోడల్‌కాలనీ ఎంతో ప్రత్యేకమైందన్నారు. ఆగస్టు నాటికే పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే ఆలస్యమైందన్నారు. ఈ ఏడాది చివరినాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇసుకపై సందేహాలు ఉంటే వాటిని తీర్చాలన్నారు. ఇప్పటికే నిర్మాణం చేసిన గోడల్లో కొన్ని ఇటుకలు దెబ్బతిన్నాయని వాటిని తొలగించి కొత్తగా నిర్మించాలన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు బస్తీ దవాఖానా, ప్రాథమిక పాఠశాల, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాలన్నారు. వారం రోజులకు ఒకసారి పనులపై సమీక్ష చేయాలన్నారు. ఇళ్లు పూర్తయ్యే వరకు హౌసింగ్ కార్యాలయాన్ని రామస్వామిగట్టు వద్దనే ఏర్పాటుచేసుకోవాలన్నారు. అవసరమైన సిబ్బందిని కూడా ఏర్పాటుచేయాలన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పీవీ గౌతమ్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. పట్టణంలోని అభివృద్ధి పనుల పురోగతిని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారు సమీక్షించారు. అనంతరం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. విషజ్వరాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వనంలో చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ప్రతి మునిసిపాలిటీలో 84వేల మొక్కలు నాటాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో హౌసింగ్ ఎస్ఈ వెంకటదాసురెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మన్ సంపత్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ విజయ్‌సింగ్, ఎండీ అజీజ్‌పాషా, సుబ్బరాజు, ఓరుగంటి నాగేశ్వరరావు, భాస్కర్, సతీష్, విజయ్, మాజీ కమిషనర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్యం నెరవేరేదెలా?

» ఇంకుడు గుంతల నిర్మాణంలో గృహయజమానుల్లో నిర్లక్ష్యం
» వృథా అవుతున్న వర్షపు నీరు



ఇంకుడుగుంతలపై అవగాహన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ(ఫైల్)

భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వృథా నీటిని ఒడిసి పట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల నిర్మాణంపై దృష్టి సారించింది. పట్టణాల పరిధిలో కొత్తగా ఎవరైనా ఇల్లు నిర్మించుకోవాలంటే ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి చేసింది. దాని ద్వారా భూగర్భ జలాలు అడుగంటి కనీస అవసరాలకైనా నీటి వనరులు ఉంటాయని భావించింది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. అదీకాక ప్రజల్లో ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించడంలోనూ వైఫల్యం చెందారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలోనైనా ఇంకుడుగుంతల నిర్మాణంపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట)

మునిసిపాలిటీ పరిధిలో కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారు నిర్ణీత విస్తీర్ణంలో ఇంకుడు గుంతను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అలా చేపట్టిన వారికే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని సూచించింది. అయితే నిబంధనలు ఉన్నా చాలామంది గృహ నిర్మాణ యజమానులు ఇంకుడు గుంతలు నిర్మించిన దాఖలాలు కనబడటంలేదు. ఇంకుడు గుంతలను నాలుగు ఫీట్ల వెడల్పు, నాలుగు ఫీట్ల పొడవు, ఆరు ఫీట్ల లోతు ఉండేలా చూసుకొని చుట్టూ సిమెంట్ ఇటుకలతో నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అడుగున వివిధ సైజుల్లోని కంకర, బొగ్గు, బఠాని ఇసుకలతో నింపాల్సి ఉంది. వర్షం నీరు ఇంకుడుగుంతల్లోకి చేరేలా నిర్మాణాలు చేపట్టాలి. వీటిని భవనాలు నిర్మాణాల ప్రదేశాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతాల్లో, చేతి పంప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సి ఉంది.

జిల్లాలో కనిపించని ఇంకుడుగుంతలు

జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీలు ఉన్నా యి. సూర్యాపేటలో మొత్తం 48 వార్డులకు 36 వేల భవనాలు ఉన్నాయి. ప్రతి నెలా 20కి పైగా ఇంటి నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తులతో పాటు గృహయజమాని తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మాణానికి సంబంధించి ప్లాన్ ఇవ్వాల్సి ఉంది. కానీ ప్లాన్‌లోనూ ఎక్కడా కనిపించడంలేదు. ఇంకుడుగుంత నిర్మాణం ఉంటేనే అనుమతి ఇవ్వాలని నిబంధన ఉన్నా అమలు చేయడం లేదు. ప్రతీ 30 భవననిర్మాణాల్లో ఒకటో, రెండో ఇంకుడు గుంతల నిర్మాణం మాత్రమే జరుగుతున్నాయి. జిల్లాలో పెద్దసంఖ్యలో నిర్మాణాలు జరుగుతుండగా పదుల సంఖ్యలో మాత్రమే ఇంకుడుగుంతలు నిర్మిస్తున్నారు.

47 వేల నిర్మాణాలు అనుకుంటే..

పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లోనూ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఉపాధి హామీ పథకం కింద పనులు పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలో ఉపాధిహామీ పథకం ద్వారా 2017లో 47,500 ఇంకుడుగుంతల నిర్మాణానికి ఆమోదం తెలుపగా ప్రస్తుతం 11,470 చోట్ల పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం అక్కడక్కడ నిర్మించి చేతులు దులుపుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో చేతి పంపు బోరింగ్ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు నిర్మించారు. ఉపాధిహామీ పనుల ద్వారా చేపడుతున్న డంపింగ్‌యార్డు, మొక్కల పెంపకం, నాటడం వంటి కార్యక్రమాలపైనే అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధం అవుతుండడంతో ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ఆలస్యం జరుగుతోంది. అయితే జూన్, జూలైలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుత వానాకాలం వరద నీరు వృథాగాపోతోంది. ఇంకుడు గుంతల నిర్మాణాలను ముమ్మరం చేస్తే భూగర్భజలాలు అభివృద్ధి చెందుతాయని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరూ ఇంకుడుగుంతలు నిర్మించాలి

ఇంకుడు గుంతల నిర్మాణాలపై దృష్టి సారిస్తాం. పట్టణంలో ఇంటి నిర్మాణం చేయాలంటే ఖచ్చితం గా ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలి. ప్రజలు కూడా ఇంకుడు గుంతలపై అవగాహన పెంచుకోవాలి.

- శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్, సూర్యాపేట

చోరీలకు పాల్పడుతున్న ఆరుగురి అరెస్టు

రూ.30 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేట క్రైం, ఆగస్టు 9 : బెదిరిస్తూ ఆభరణాలను దొంగిలించడంతో పాటు తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ.30లక్షల విలువైన వెండి, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ శుక్రవారం తన కార్యాలయంలో వెల్లడించారు. శుక్రవారం ఉదయం మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామానికి చెందిన కొట్టే సురేష్ బైక్‌పై మేళ్లచెర్వు నుంచి హుజూర్‌నగర్‌కు వస్తున్నాడు. ఆ సమయంలో హుజూర్‌నగర్ పోలీసులు గోవిందపురం శివారు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. సురేష్ పోలీసుల వద్దకు రాగానే తన బైకును తిరిగి మేళ్లచెర్వుకు వెళ్లేందుకు తిప్పుతుండగా పోలీసులు అనుమానించి అదుపులోకి తీసుకుని విచారించారు. కోదాడలో బీటెక్ పూర్తి చేసిన సురేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌ల కోసం హుజూర్‌నగర్, చింతలపాలెం,మేళ్లచెర్వు,కోదాడ మండలాల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు. అతడి నుంచి సుమారు 13తులాల బంగారు ఆభరణాలు, బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనంచేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

మునగాల పరిధిలో

ఈ నెల 7న మునగాల మండలం తాడ్వాయి వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా ఖమ్మం జిల్లాకు చెందిన పాకలపాటి ధర్మతేజ, సోమ రావిల్స్ బైక్‌పై వెళ్తున్నారు. వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 16తులాల బంగారు ఆభరణాలు లభించాయి. అనుమానంతో విచారించగా మునగాల, చౌటుప్పల్, కేతేపల్లితో పాటు ఖమ్మం జిల్లాలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లివచ్చినట్లు తెలిపాడు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

చివ్వెంల పరిధిలో

చివ్వెంల పోలీసులు శుక్రవారం మండలంలోని దురాజ్‌పల్లి వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో పెన్‌పహాడ్ మండలానికి చెందిన అంతటి యలమంద, వల్లోజు సతీష్, దాకూరి ఉపేందర్ బైక్‌పై వస్తుండగా అనుమానతో విచారించారు. సూర్యాపేట, మునగాల, చివ్వెంల పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని, వీరితో పాటు చోరీల్లో పాల్గొంటున్న గోపీ పరారీలో ఉన్నాడని ఎస్పీ తెలిపారు. చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీఎస్పీ మామిళ్ళ శ్రీధర్‌రెడ్డి, సీఐలు సురేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆనంద్ కిషోర్, ఎస్ఐలు శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, కనకరత్నం, సాయిప్రశాంత్, ముత్తయ్య, సిబ్బంది ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, ఛేళీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను ఆగస్టు 20, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను కొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం బిడ్డర్లు వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నెం.	వినియోగదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664805601562	[illegible]
664805601659	శ్రీకాంత్ శ్రీరాముల
శాఖ పేరు: అర్మూర్	
069505012021	[illegible]
069505011113	శ్రవంతి సురంగుల
069505011003	[illegible]
069505010781	[illegible]
069505007977	[illegible]
శాఖ పేరు: [illegible]	
279905002054	గోపాల కృష్ణ సూరంపల్లి
శాఖ పేరు: భైంసా	
395505005629	[illegible]
395505004941	[illegible]
395505003977	[illegible]
395505003980	[illegible]
శాఖ పేరు: భోంగిర్	
380105005087	[illegible]
380105004762	[illegible]
380105001573	[illegible]
శాఖ పేరు: భూపాలపల్లి	
440005002702	[illegible]
440005001555	[illegible]
440005000608	[illegible]
శాఖ పేరు: [illegible]	
286205001283	[illegible]
శాఖ పేరు: [illegible]	
221705000749	[illegible]
శాఖ పేరు: [illegible]	
221805001117	[illegible]
శాఖ పేరు: [illegible]	
774105000876	[illegible]
774105000605	[illegible]
774105000444	[illegible]
శాఖ పేరు: హుజూర్‌నగర్	
431405001206	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - బంజారాహిల్స్	
107405001035	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
437405000547	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
720405000649	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
434705000458	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
236405001131	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - రామంతాపూర్	
412205000490	[illegible]
శాఖ పేరు:హైదరాబాద్ - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్	
194205001023	[illegible]
194205001327	[illegible]
శాఖ పేరు:హైదరాబాద్ - [illegible]	
112205000863	విక్రమ్‌సింగ్ [illegible]
112205002040	విక్రమ్‌సింగ్ [illegible]
112205002069	విక్రమ్‌సింగ్ [illegible]
112205002077	విక్రమ్‌సింగ్ [illegible]
112205002079	విక్రమ్‌సింగ్ [illegible]
180605003344	[illegible]
180605003302	[illegible]
180605003316	[illegible]
శాఖ పేరు: [illegible]	
068905029386	[illegible]
శాఖ పేరు: మణికొండ - తెలంగాణ	
322205000566	ప్రవీణ్ కుమార్ [illegible]
322205001375	[illegible] కిషోర్ కుమార్
శాఖ పేరు: మెదక్	
069005020877	[illegible]
[illegible]	
204505002086	[illegible]
204505002323	[illegible]
శాఖ పేరు: [illegible]	
059905009385	[illegible]
194205001327	[illegible]
శాఖ పేరు: [illegible]	
307605000403	[illegible]
శాఖ పేరు: [illegible]	
102905001658	ఎన్ నవీన్ కుమార్ [illegible]
శాఖ పేరు: [illegible]	
070105016297	[illegible]
శాఖ పేరు: [illegible]	
187605002694	[illegible]
శాఖ పేరు: [illegible]	
400105002505	[illegible]
శాఖ పేరు: [illegible]	
428205000717	[illegible]

తేది: 10.08.2024


ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి,వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట,జయశంకర్ (భూపాలపల్లి), హన్మకొండ, జనగాం, వరంగల్,ఆదిలాబాద్,నిర్మల్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి,హైదరాబాద్,పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల్,మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), ఖమ్మం, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్, సికింద్రాబాద్

సం/-
అధీకృత అధికారి,
ICICI బ్యాంక్ లిమిటెడ్ తరఫున

స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి: నల్లగొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని డిప్లొమా కోర్సుల్లో ప్రథమ సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ల పొందేందుకు అర్హులైన విద్యార్థులు ఈ నెల 8 నుంచి 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ నరసింహారావు తెలిపారు. పాలీసెట్‌లో అర్హత సాధించిన వారు, దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు 12వ తేదీన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 8.00,11.30,2.45,6.30,9.30
అర్జున్ 70 - కూకట్‌పల్లి 7.30,11.45,2.45,6.45,9.45
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 6.00,9.15

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



శ్రీకృష్ణ 70ఎంఎం - అమీర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 - గచ్చిబౌలి 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కేపీహెచ్‌బీ 11.00,2.00,6.00,9.00

ONE MEDIA THRO GANESH BHARI 9296509333

SUPER HIT నేడే చూడండి



తారకరామ 70 - కాచిగూడ 2.15,6.15,9.15
శ్రీలక్ష్మి 70 - 11.30,2.30,6.00,9.00
శ్రీరాములు 70 - 11.15,6.15
శ్రీకృష్ణ - 11.30,2.30,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 2.00,9.00
లక్ష్మీకళ థియేటర్ - 11.30am

GLOBAL CINEMAS RELEASE



ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00


SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (రేపటి నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076640

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల
Paid Premier Shows on 14/8/2024 at 7.05pm (Booking Open Shortly)



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 7వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అకడమిక్ డీఎంఈ రాజీనామా!

- ఆ పోస్టు తనకొద్దంటూ సర్కారుకు శివరాంప్రసాద్ లేఖ
- కొత్త వైద్య కళాశాలలకు అనుమతులు తేవాల్సిందేనని ఉన్నతాధికారుల ఒత్తిడి!
- అది భరించలేకనే తప్పుకొన్న శివరాం?

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడు డాక్టర్ శివరాంప్రసాద్ తన పదవికి రాజీనామా చేశారు. తనను ఆ పోస్టు నుంచి తప్పించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. తాను అకడమిక్ డీఎంఈగా విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నానని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. వైద్యవిద్య సంచాలకుల పరిధిలో జరిగిన సాధారణ బదిలీల కంటే ముందే ఆయన సర్కారుకు రాజీనామా లేఖను పంపినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొద్ది రోజులుగా ఆయన డీఎంఈ కార్యాలయానికి కూడా రావడం లేదు. వైద్యవిద్య అకడమిక్ సంచాలకుడిగా తీవ్రమైన పనిభారం, ఉన్నతాధికారుల ఒత్తిడి తట్టుకోలేకనే ఆ పోస్టు నుంచి తప్పుకొన్నారని శివరాంప్రసాద్ సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం కొత్తగా 8 వైద్య కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ప్రవేశాలను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ, అధ్యాపకులు, సౌకర్యాల లేమి కారణంగా 8 కాలేజీలకు జాతీయ వైద్య మండలి అనుమతి ఇవ్వలేదు. దీనిపై డీఎంఈ కార్యాలయం అప్పీలుకు వెళ్లగా.. నాలుగింటికి అనుమతులు వచ్చాయి. మరో నాలుగు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాగైనా సరే వాటికి అనుమతులు తీసుకురావాల్సిందేనని ఉన్నతాధికారులు డీఎంఈ కార్యాలయంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అది భరించలేకనే ఆయన అకడమిక్ డీఎంఈ పదవి నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది.

ప్రాణం తీసిన ఇన్‌స్టా స్నేహం

- ప్రేమ పేరిట యువకుడి వేధింపులు.. బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య


తేజస్విని (ఫైల్)

గుమ్మడిదల, ఆగస్టు 9: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తితో చేసిన స్నేహం ఓ యువతి ప్రాణాలు తీసింది. ప్రేమ పేరుతో ఆ యువకుడి వేధింపులు భరించలేక ఓ బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తమ ఇంటి భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దోమడుగు గ్రామానికి చెందిన రాజు, సోనీ దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె తేజస్విని(20) ఉన్నారు. బీఫార్మసీ సెకండియర్ చదువుతున్న తేజస్వినికి అదే గ్రామానికి చెందిన శ్రీహరి కొద్ది రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. కొద్ది రోజుల తర్వాత తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని శ్రీహరి వేధించడం మొదలుపెట్టాడు. ఇదే విషయమై తేజస్విని కుటుంబసభ్యులను కూడా బెదిరించాడు. దీంతో తేజస్విని ఇంట్లో నాలుగు రోజుల క్రితం కూడా గొడవ జరిగింది. ఈ క్రమంలో శ్రీహరి వేధింపులు తాళలేకపోయిన తేజస్విని గురువారం రాత్రి తమ ఇంటి భవనం మూడో అంతస్తు నుంచి దూకేసింది. రక్తపుమడుగులో పడి ఉన్న తేజస్వినిని కుటుంబసభ్యులు హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించింది.

పీర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం

పీర్జాదిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఖాతాలోకి మరో మునిసిపల్ కార్పొరేషన్ చేరింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకటరెడ్డిపై కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం నగర పాలక మండలి సమావేశం జరిగింది. మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా.. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 21 మంది ఓటు వేశారు. దీంతో మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లుగా ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మేయర్ ఎన్నికకు తేదీ ఖరారు అయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు కొనసాగిన అరాచక పాలనకు తెరపడిందని అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ అమర్‌సింగ్‌ను తమ మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు.

పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి మృతి

- అర్ధరాత్రి ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత
- తెల్లవారుజామున ఆస్పత్రికి తరలింపు
- ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం
- టీచర్ల నిర్లక్ష్యమేనని బంధువుల ఆరోపణ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 9: అర్ధరాత్రి అస్వస్థతకు గురైన ఇద్దరు గురుకుల విద్యార్థులను తెల్లవారుజామున ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి ఒకరు మృతి చెందగా.. మరొకరు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఎలమాడల అనిరుధ్ (11), జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన మొండి మోక్షిత్ గురుకులంలో ఆరోతరగతి చదువుతున్నారు. వీరిద్దరూ గురువారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి నిద్రపోయారు. అయితే అర్ధరాత్రి సమయంలో అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో పీఈటీ వెళ్లగా.. కడుపు నొప్పిగా ఉందని అనిరుధ్, మోక్షిత్‌లు తెలిపారు. దీంతో వెంటనే కేర్‌టేకర్‌లు, అనిరుధ్ తల్లికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి వారిని కోరుట్ల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అనంతరం విషమంగా ఉందని తెలపడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ఆస్పతికి తీసుకెళ్లారు. అప్పటికే విషయం తెలిసి వైద్యుడు కూడా అయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.. విద్యార్థులు పాము కాటుకు గురై ఉండవచ్చని అందుకు తగిన వైద్యం చేయాలని ఆర్మూర్‌లో వైద్యులకు సూచించారు. అక్కడ వైద్యం అందించి నిజామాబాద్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అనిరుధ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోక్షిత్ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో చికిత్స అందిస్తున్నారు. ఇటు పాఠశాలలో ప్రార్థనా సమయంలోనే ఆరో తరగతి చదువుతున్న హేమంత్ అనే మరో విద్యార్థి కూడా కళ్లు తిరుగుతున్నాయని కింద పడిపోయాడు. గమనించిన ఉపాధ్యాయులు మెట్‌పల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, 2 వారాల క్రితం ముగ్గురు విద్యార్థులు ఇదే విధంగా అస్వస్థతకు గురయ్యారు. వీరిలో చికిత్స అనంతరం ఇద్దరు కోలుకోగా.. 8వ తరగతి చదివే ఆర్.గణాధిత్య (13) మృతి చెందాడు. అయితే వీరు పాము కాటుకు గురైనట్లు సమాచారం.


అనిరుధ్ (ఫైల్)

ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం..

విద్యార్థి అనిరుధ్ మృతి విషయం తెలిసి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గురుకులానికి చేరుకున్నారు. విద్యార్థి మృతికి కారణాలేంటని అక్కడి ఉపాధ్యాయులు ప్రశ్నించారు. అయితే తమకేం తెలియదని వారు సమాధానం చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, విద్యార్థుల వరుస మరణాలకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో వసతులు సరిగా లేవని.. తమ పిల్లల భద్రత మాటేంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పూడికతీతతో పూర్వస్థితి

ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడిక తీయాలి

- వచ్చే ఇసుకతో ప్రభుత్వానికి ఆదాయం
- మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలి
- 14లోగా ప్రతిపాదనలు అందించాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం


ప్రాజెక్టుల్లో పూడికతీతపై సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడికతీత పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ప్రాజెక్టుల రక్షణలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ ఉండరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టులకు ఏటా వచ్చే భారీ వరదతోపాటు పూడిక కూడా వచ్చి చేరుతోందని తెలిపింది. దీంతో ప్రాజెక్టుల సామర్థ్యం తగ్గుతున్నందున.. పూడికతీతతో పూర్వస్థితిని పునరుద్ధరించాలని సూచించింది. శుక్రవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. పూడికతీతకు ఏయే చర్యలు తీసుకోవచ్చనే దానిపై నీటిపారుదల, మైనింగ్ శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి, 14లోగా అందించాలని మంత్రివర్గం ఆదేశించింది. పూడిక వల్ల డ్యామ్ సేఫ్టీ సమస్యలు తలెత్తడంతోపాటు ఆయకట్టు తగ్గిపోతోందని, తాగునీటి అవసరాలపైనా దీని ప్రభావం పడుతుందని మంత్రులు పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో పూడికతీతకు పర్యావరణ అనుమతి అవసరంలేదని కేంద్రం చెప్పినందున..దానికనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. పూడికలో ఇసుక ఉంటే నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవాలని, సారవంతమైన మట్టి ఉంటే రైతాంగానికి ఉచితంగా అందించాలని సూచించారు. పూడికను రైతులే స్వయంగా తీసుకెళ్లేలా విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.

35 టీఎంసీల నిల్వను కోల్పోయాయి!

మహారాష్ట్ర, రాజస్థాన్‌లో వాణిజ్య అవసరాలకు ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టుల్లోని పూడికను వినియోగించుకుంటున్నారని అధికారులు మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. యంత్రాల సహాయంతో డ్రెడ్జింగ్ చేస్తూ పూడిక తీస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు (ఎన్‌హెచ్‌పీ) కింద 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు 35 టీఎంసీల నిల్వను కోల్పోయినట్లు తేలిందని నివేదించారు. ఏటా పూడిక తీతకు టెండర్లు పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. ఇసుక తరలింపుతో ట్యాక్స్, సెస్, జీఎస్టీ, ఇతర రాయల్టీలతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నారు. పూడిక వల్ల జలాశయాలు ఏటా 0-5 శాతం నిల్వలను కోల్పోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 25 ఏళ్లకు పైగా నిండిన జలాశయాలున్నాయని, ప్రయోగాత్మకంగా కొన్నింట్లో పూడికతీత చేపట్టి.. ఆ తరువాత మొత్తం 159 జలాశయాల్లో అమలు చేస్తే ప్రయోజనం ఉంటుందని వివరించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను మింగుతున్న పూడిక

ఏటా వరదల సమయంలో జలాశయాల్లోకి నీటితోపాటు పూడిక వచ్చిచేరుతుండడంతో ప్రాజెక్టుల సామర్థ్యం ఏయేటికాయేడు తగ్గిపోతోంది. ఈ పూడిక.. ప్రాజెక్టుల ఆయుష్షును కూడా తగ్గిస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్‌ను 1923లో అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించగా... ఈ ప్రాజెక్టు 1967 నాటికి 52.10 శాతం సామర్థ్యం కోల్పోయింది. అప్పట్లో నిజాంసాగర్‌కు ఎగువన ప్రాజెక్టులే లేకపోవడంతో వచ్చే వరద పూడికతో సహా జలాశయంలో చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యం సగానికి పైగా తగ్గింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2016లో నిర్మించిన ర్యాలివాగు సామర్థ్యం 43.30 శాతం మేర తగ్గింది. శ్రీశైలం ప్రాజెక్టు 1976లో అందుబాటులోకి రాగా... 45 ఏళ్లలో పూడిక కారణంగా 29.96 శాతం మేర నీటినిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఇక నాగార్జునసాగర్ 23.52 శాతం నిల్వ సామర్థ్యం తగ్గింది. మొత్తంగా రాష్ట్రంలో 929 టీఎంసీల సామర్థ్యం కలిగిన 159 భారీ రిజర్వాయర్లు ఉండగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించారు. ఇందులో ఈ ప్రాజెక్టుల సామర్థ్యం 35 టీఎంసీల మేర కోల్పోయిందని గుర్తించారు. ప్రాజెక్టుల్లో పూడిక చేరకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నదీ తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా మొక్కల పెంపకం వంటి చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ నిపుణులు సూచిస్తున్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వాటిని పూడిక మింగుతోంది. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎస్‌వై) మార్గదర్శకాల ప్రకారం ఒక టీఎంసీ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నిర్మించాలంటే భూసేకరణ, నిర్మాణ ఖర్చులు కలిపి రూ.162 కోట్లు అవుతాయని లెక్క ఉంది. ఈ లెక్కన రాష్ట్రంలో ఎన్‌హెచ్‌పీ కింద అధ్యయనం చేసిన జలాశయాలు రూ.5670 కోట్ల మేర నష్టపోయాయి.

నిర్మల్ వాసి ఆడు జీవితం

- సౌదీలో ఒంటెల కాపరిగా నామ్‌దేవ్
- రక్షించాలంటూ సెల్ఫీ వీడియో
- టీజీఎండీసీ చైర్మన్ అనిల్ ట్వీట్‌తో భారత ఎంబసీ స్పందన
- నామ్‌దేవ్ ఆచూకీ గుర్తించిన అధికారులు

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)


దళారుల మాటలు నమ్మి భారత్ నుంచి సౌదీ అరేబియా వెళ్లి ఎడారిలో ఒంటెల కాపరిగా పని చేసే ఓ వ్యక్తి దుర్భర జీవితం ఇతివృత్తంగా ఇటీవల ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. తెలంగాణలోని నిర్మల్ జిల్లాకు చెందిన రాథోడ్ నామ్‌దేవ్(51) అనే వ్యక్తి ఆ సినిమాలో మాదిరిగా సౌదీ ఎడారిలో దుర్భర జీవితం గడుపుతున్నాడు. ఈ కష్టాల నుంచి రక్షించండి అని వేడుకుంటూ నామ్‌దేవ్ ఇటీవల సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో పెట్టడంతో ఈ విషయం బయటికొచ్చింది. నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు స్పందన రావడంతో అతను స్వదేశానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నామ్‌దేవ్ పెట్టిన వీడియోకు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ(టీజీఎండీసీ) చైర్మన్ ఈరవత్రి అనిల్ స్పందించారు. నామ్‌దేవ్‌ను సురక్షితంగా స్వదేశానికి చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి, కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులను ఎక్స్(ట్విటర్) ద్వారా కోరారు. దీంతో కువైత్‌లోని భారత ఎంబసీ అధికారులు నామ్‌దేవ్‌ను సంప్రదించారు. కువైత్ సరిహద్దులోని సౌదీ అరేబియా ఎడారిలో నామ్‌దేవ్ ఉన్నట్టు గుర్తించారు. చాలా కాలంగా గల్ఫ్‌లో ఉంటున్న నామ్‌దేవ్‌ను అతని యజమాని పది నెలల క్రితం సౌదీలోని ఒంటెల క్షేత్రానికి తరలించినట్టు తెలిసింది. కాగా, సౌదీ, కువైత్‌లోని ప్రవాసీయులు నామ్‌దేవ్‌ను సంప్రదించేందుకు యత్నించగా అతని ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉంది. నామ్ దేవ్‌ను ఏ విధంగా స్వదేశానికి పంపిస్తారో తెలియాల్సి ఉంది.

'రుణమాఫీ'లో సహకార సంఘాల చేతివాటం?

● నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో రెండు సొసైటీల్లో వెలుగులోకి

నల్లగొండ, ఆగస్టు 9 : ఇప్పటికే రెండు దశలలో అమలుచేసిన పంటల రుణమాఫీకి సంబంధించి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని రెండు ప్రాథమిక సహకార సంఘాల(పీఏసీఎస్)లో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆయా సంఘాల్లో చేతివాటం ప్రదర్శించినట్లు ఆ శాఖ అధికారులతో పాటు డీసీసీబీ అధికారులు గుర్తించారు. ఆయా సొసైటీల్లో కార్యదర్శుల పాత్రపై విచారణ నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మరిన్ని సొసైటీల్లో అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు ఆయా సొసైటీల కార్యదర్శులకు సంజాయిషీ నోటీసులను జారీ చేసి వాటి నుంచి వివరణ తీసుకోనున్నారు. అక్రమాలుగా తేలితే చర్యలు తీసుకోనున్నారు. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2018 డిసెంబరు 12వ తేదీతో పాటు 2023 డిసెంబరు 9వ తేదీ మధ్యకాలంలో రుణాలు పొందిన, రెన్యూవల్ చేయించుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుంది. కానీ ఆ రెండు సొసైటీల్లో ప్రభుత్వం నిర్దేశించిన కాలంలో రుణాలు మంజూరు కానీ, రెన్యూవల్ కానీ జరగలేదని తెలుస్తోంది. అయినప్పటికీ ఆయా సొసైటీల కార్యదర్శులు రైతుల రుణాలు తీసుకున్నట్లుగా ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు సమాచారం. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని ఓ మండల కేంద్రంలోని పీఏసీఎస్‌కు చెందిన కార్యదర్శి ఇప్పటికే సస్పెండ్‌కు గురైనట్లు తెలిసింది. రుణమాఫీకి సంబంధించి రిపోర్టు పంపడం కోసం ఓ ఉద్యోగికి బాధ్యతలు అప్పగిస్తే అతను రిపోర్టు ఆలస్యంగా పంపాడా అనర్హుల లిస్టు పంపాడా అన్న దానిపై సందేహాలు రావడంతో అధికార యంత్రాంగం విచారణ జరిపినట్లు వినికిడి. సహకార అధికారులు మాత్రం ఆ సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని డేటా ఆలస్యంగా పంపారని పేర్కొంటున్నారు. ఇక సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని ఓ సొసైటీలో సైతం పెద్దఎత్తున అక్రమాలు జరగడంతో ఫైళ్లను స్వాధీనం చేసుకొని విచారణ నిర్వహిస్తున్నారు. రుణమాఫీ విషయంలో అసలు, వడ్డీని తప్పుగా లెక్కించి తప్పుడు సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఇదిలా ఉండగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని సొసైటీలో అక్రమాలు జరిగిన విషయంపై నల్లగొండ డీసీవో కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా ఆయా సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరుగలేదన్నారు. రైతుల డేటా ఆలస్యంగా పంపారే తప్ప ఎలాంటి అవినీతి చోటుచేసుకోలేదన్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలోని కోదాడ మండలం ఓ సొసైటీలో రుణమాఫీ విషయంలో అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో ఆ జిల్లాకు చెందిన సహకార శాఖ అధికారులు విచారణ నిర్వహిస్తున్నారని డీసీసీబీ సీఈవో శంకర్‌రావు వివరణ ఇచ్చారు.

ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ


అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఆగస్టు 9: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆగమ శాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకస్వాములు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేసి, మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నీరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్థిని శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీహోమం శైవాగమ పద్ధతిలో చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.13,54,435ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. కాగా నాగుల పంచమి పర్వదినాన మొదటి ఘాట్‌రోడ్డు వెంట ఉన్న పుట్ట వద్ద పుట్టలో పాలు పోసి, పసుపు, కుంకుమతో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కొండపైన స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

సాగర్‌కు కొనసాగుతున్న వరద

నాగార్జునసాగర్, ఆగస్టు 9 : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ఉధృతి శుక్రవారం కూడా కొనసాగింది. దీంతో శుక్రవారం కూడా 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తూనే ఉన్నారు. సాగర్ జలాశయానికి ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లు, కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రం నుంచి 4,13,660 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590(312.5050టీఎంసీలు)అడుగులు కాగా శుక్రవారం సాయంత్రానికి 587.70అడుగులుగా (305.9222టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,680 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 8,541 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,151 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800క్యూసెక్కులు, 26క్రస్ట్‌గేట్ల నుంచి 2,57,918 క్యూసెక్కులు మొత్తంగా 3,06,090 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.


పులిచింతల ప్రాజెక్టు గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న కృష్ణమ్మ

పర్యాటకుల సందడి

సాగర్ 26క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ అందాలను తిలకించడానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్‌కు తరలివస్తున్నారు. ఐదు రోజులుగా సాగర్‌కు పర్యాటకుల రాక కొనసాగుతూనే ఉంది. దీంతో ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే దారిలో, కొత్త వంతెన వద్ద పర్యాటకుల రద్దీ అధికంగా ఉంది. అంతే కాకుండా సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనుపు, ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ నెలకొంది.

టెయిల్‌పాండ్ వద్ద..

దామరచర్ల: నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలకేంద్రం సమీపంలోని టెయిల్‌పాండ్‌కు ఎగువ నాగార్జునసాగర్ నుంచి పెద్దఎత్తున వరద కొనసాగుతోంది. దీంతో శుక్రవారం దిగువకు నీటివిడుదల కొనసాగించారు. సాగర్ నుంచి 3.63లక్షల క్యూసెక్కుల నీరు వస్తున్న నేపథ్యంలో టెయిల్‌పాండ్ 11గేట్లను 4.5మీటర్ల మేర ఎత్తి దిగువకు 2,53,880 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో ఆధారంగా నీటి విడుదలను కొనసాగిస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈ జైపాల్ తెలిపారు.

పులిచింతలలోనూ..

మేళ్లచెర్వు : ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద నిలకడగా కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175అడుగులు (45.77టీఎంసీలు) కాగా శుక్రవారం సాయంత్రానికి 167.78 అడుగులు (35.28టీఎంసీలు) నమోదైంది. ఎగువనుంచి 2,30,195 క్యూసెక్కుల వరద వస్తుండగా, 11 గేట్ల నుంచి ద్వారా 2,30,278 క్యూసెక్కులు, జలవిద్యుత్ కేంద్రం ద్వారా 12వేల క్యూసెక్కులు మొత్తం 2,42,278 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ఎడమ వైపున ఉన్న పులిచింతల ప్రాజెక్టులోని తెలంగాణ జెన్‌కో జల విద్యుత్ కేంద్రం నుంచి నాలుగు యూనిట్ల ద్వారా 12వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ, 80 మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు.


సాగర్ ప్రాజెక్ట్ ఎదుట సెల్ఫీ తీసుకుంటున్న పర్యాటకులు

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

కేతేపల్లి : ఎగువ మూసీ పరివాహక ప్రాంతాలనుంచి ప్రాజెక్టుకు 289.35 క్యూసెక్కుల వరద వస్తోంది. 645అడుగుల(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యంగల ప్రాజెక్టులో శుక్రవారం సాయంత్రానికి 641.55అడుగులుగా(3.58టీఎంసీ) నమోదైంది. మరోవైపు మూసీ ఆయకట్టులో వానాకాలం పంటల సాగుకు ప్రాజెక్టు ఎడమ కాల్వకు 92.70 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో కుడి కాల్వకు నీటి విడుదల నిలిపివేయాలని రైతుల విజ్ఞప్తిమేరకు నీటి విడుదలను అధికారులు నిలిపివేశారు.

చదువుతో లోకాన్ని జయించాలి: వీరయ్య


సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

మిర్యాలగూడ, ఆగస్టు 9 : దివ్యాంగులందరూ పట్టుదలతో చదివి లోకాన్ని జయించాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన రాష్ట్రంలోని ఏకైక ఇంటర్ చెవిటి, మూగ విద్యార్థుల కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాల లెక్చరర్స్, విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మౌలిక సౌకర్యాల అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం అనే ఆయుధంతో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ ఇష్టంగా చదవాలన్నారు. దివ్యాంగుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల్లో మానసిక అభివృద్ధి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టౌన్, ఆగస్టు 9 : రైల్వేశాఖ సాధారణ టికెట్‌ల కోసం రూపొందించిన యూటీఎస్ యాప్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కే కమలాకర్‌బాబు కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఆయన యూటీఎస్ యాప్ వినియోగంపై ప్రయాణికులకు అవగాహన కల్పించి, మాట్లాడారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడకుండా సాధారణ రైల్వేటికెట్లను ప్రయాణికులు యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ ఎస్.రాజు, టీటీఐలు సుఖేష్, బాలకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


యాప్ వినియోగంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న కమలాకర్‌బాబు

రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ డీ క్రాంతికుమార్ తెలిపిన వివరాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా బీమడోలు గ్రామానికి చెందిన కర్నాటి నాగరాజు(29) తాపీమేస్త్రి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం అతడితో పాటు మరోఇద్దరు కలిసి నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి సొంత ట్రాలీలో మొక్కజొన్న కంకులులోడ్ చేసుకొని బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి మార్గమధ్యలో గురువారం అర్ధరాత్రి భోజనం చేసేందుకు నార్కట్‌పల్లి మండలంలోని ఏపీలింగోటం శివారులోని హోటల్ వద్ద ట్రాలీబండిని ఆపారు. ఇతర అవసరాల కోసం రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు నాగరాజును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై నాగరాజు సోదరుడు కర్నాటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి ...

భువనగిరి టౌన్, ఆగస్టు 9 : భువనగిరి రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం రైలు నుంచి గుర్తు జారిపడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారిపడి మృతి చెందాడు. మృతుడు సుమారు 40 ఏళ్ల వయస్సు కలిగి ఒంటిపై నల్లని టీషర్ట్, నలుపు రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు చెప్పారు. మృతుడి ఆనవాళ్లు వివరాలు తెలిసిన వారు సెల్ నెంబర్లు 9848222169, 8712568454కు ఇవ్వాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్లపొదల్లో గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతదేహం సమీపంలో ఓ ప్లాస్టిక్ కవర్‌లో క్రిమిసంహారక మందుడబ్బా లభ్యమైంది. వ్యక్తిగత కారణంలో సుమారు 20రోజుల కిందటే సదరు వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 55 ఏళ్లు ఉండవచ్చని, శరీరంపై తెలుపురంగు షర్టు, లైట్‌గ్రీన్ డిజైన్‌పూల లుంగి ధరించి ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. 8వ వార్డు కౌన్సిలర్ కమిలీ ఫిర్యాదు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య


నాగరాజు(ఫైల్)

మునుగోడు రూరల్, ఆగస్టు 9 : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం చొల్లేడు గ్రామంలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చోల్లేడు గ్రామానికి చెందిన వంగూరు యాదయ్య, సాయమ్మకు ముగ్గురు కుమారులు కాగా చిన్నవాడైన నాగరాజు(24) గురువారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లి రాత్రి వరకు రాలేదు. దీంతో తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. ఉదయం తమ వ్యవసాయ భూమి వద్ద వెతకడంతో క్రిమిసంహారక మందు తాగి మృతి చెందిన నాగరాజు కనిపించాడు. తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని, నాగరాజు మృతికి కారణాలు తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

చిలుకూరు, ఆగస్టు 9: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మండలంలోని సీతారాంపురం గుట్టల్లో గంగమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆలయంలో బొర్రా వాసుదేవచార్యులు, అనంతకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శిరాంబాబు, పెద్దలు పాల్గొన్నారు.

దేవాలయం అభివృద్ధికి సహకరిస్తా: ఎమ్మెల్యే

అనంతగిరి: దేవాలయం అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మండలంలోని బొజ్జగూడెం తండాలో వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభం ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీనారాయణరెడ్డి, ముస్కు మాధవరెడ్డి, పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, ఈదుల క్రిష్ణయ్య, డేగ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 9: శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామకృష్ణశర్మ, దేవాలయం అధ్యక్షుడు నూక వెంకటేశంగుప్తా, బెలిదే అశోక్, పాలవరపు రాంమూర్తి, మల్లికార్జున్, సోమ శ్రీశైలం, యామ వెంకటేశ్వర్లు, సోమయ్య, పద్మ, శ్రీదేవి, రత్నమాల, వంశీకృష్ణ, జగదీశ్వరి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: మండలంలోని బూరుగడ్డ శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకాలు, పుష్పాలంకరణ, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయంలో గోపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మణ్‌రావు, గోవిందరెడ్డి, కిరణ్, నర్సిరెడ్డి, హరీష్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

బదరీ నారాయణస్వామికి లక్ష తులసీ దళార్చన

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 9: బదరీ నారాయణస్వామి తారునక్షత్రం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి లక్ష తులసి దళ పూజలను అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆండాళ్‌గోష్ఠి భక్త బృందం సహస్ర నామ పారాయణాలు పఠించి మంగళ నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు సంకర్షణాచార్యులు, శ్రీహరిచార్యులు, ఫణికుమార్ పాల్గొన్నారు.

● సుదర్శన జయంతి సందర్భంగా వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం సుదర్శన మహాయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణగోపాలాచార్యులు తెలిపారు.

ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

మద్దిరాల, ఆగస్టు 9: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్నారు. శుక్రవారం మద్దిరాల మండలంలోని ముకుందాపురం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రజాక్, శ్రీరాంరెడ్డి, కుందూరు విష్ణువర్దన్‌రెడ్డి, అక్కిరెడ్డి జ్యోతిఉపేందర్‌రెడ్డి, కొమరయ్య పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా తీజ్ పండుగ

అర్వపల్లి, ఆగస్టు 9: జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ తండాలో శుక్రవారం తీజ్ పండుగను గిరిజనులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. యువతులు మొలకల బుట్టలతో ఊరేగింపు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పీరమ్మ, శ్రీనయ్య, రమావత్ లాలు, హూల్ సింగ్, భీముడు, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

అధికారిని సస్పెండ్ చేయాలి: సీఐటీయూ

నేరేడుచర్ల, ఆగస్టు 9: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యూపీహెచ్ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషించిన సూపర్‌వైజర్ మధును వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి నీలా రాంమ్మూర్తి కోరారు. ఈ మేరకు శుక్రవారం నేరేడుచర్లలో ప్రధాన కూడలిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తులసి, మంజుల, ధనలక్ష్మి, స్వప్న, లక్ష్మి, విజయరాణి, జ్యోతి, సుకన్య, సునీత, యశోద, రజిత, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు.. విద్యార్థులకు ఇబ్బందులు

తుంగతుర్తి, ఆగస్టు 9: ట్రాన్స్‌పార్మర్ కాలిపోవడంతో మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు నీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పార్మర్ గురువారం రాత్రి కాలిపోవడంతో శుక్రవారం ఉదయం స్నానానికి విద్యార్థులు సమీపంలోని బోర్ల వద్ద నీళ్లు తెచ్చుకున్నారు. పాఠశాల యాజమాన్యం, విద్యుత్ అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

ఐక్య ఉద్యమాలు చేయాలి: రైతు సంఘం


కోదాడలో నిరసన తెలుపుతున్న నాయకులు

కోదాడ రూరల్, ఆగస్టు 9: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా డే సందర్భంగా శుక్రవారం పట్టణంలో ఎస్‌కేఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు పట్టణ కార్యదర్శి ముత్యాలు, ప్రజా సంఘాల నాయకులు దాసరి శ్రీనివాస్, శరబందరెడ్డి, వెంకన్న, నాగరాజు, రాంబాబు, వీరబాబు, ఉపేందర్, తిరపయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడుకోవాలి: నాగార్జునరెడ్డి



సూర్యాపేటలో మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

సూర్యాపేట సిటీ, ఆగస్టు 9: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్లు మల్లు నాగార్జునరెడ్డి, మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కొత్త బస్‌స్టేషన్ సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దంతాల రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, బొడ్డు శంకర్, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, వీరబోయిన రవియాదవ్, కిరణ్ పాల్గొన్నారు.

ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలి

నడిగూడెం, ఆగస్టు 9: ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు ముందస్తుగా యూరియాను కొని కృత్రిమ కొరతకు కారణం కావొద్దని సూచించా రు. రాష్ట్ర ప్రభుత్వం కావల్సినంత యూరియాను సిద్దంగా ఉంచిందన్నారు.డీలర్ల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. . అనంతరం సిరిపురం గ్రామంలోని ఆదర్శ రైతు శేషకుమార్ ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఫాంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మండల ఏవోఆర్.దేవప్రసాద్, ఏఈవో పిచ్చయ్య వినోద్ పాల్గొన్నారు.

నిర్మించారు.. మౌలిక సదుపాయాలు మరిచారు

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించి సబ్ ట్రెజరీ కార్యాలయంలో మౌలిక సదుపాయాలను సమకూర్చనందున నిరుపయోగంగా మారింది. అద్దె భవనంలోనే సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. అద్దె భవనం ఇరుకుగా ఉండటంతో పాటు సరైన సదుపాయాలు లేనందున ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు.
- తుంగతుర్తి

▸▸ నిరుపయోగంగా సబ్ ట్రెజరీ కార్యాలయం ▸▸ చాలీచాలని అద్దె భవనంతో ఇబ్బందులు


నిరుపయోగంగా ఉన్న కొత్త ట్రెజరీ భవనం, అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ ట్రెజరీ కార్యాలయం

తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి, ఉద్యోగులకు బిల్లులు పాస్ చేయడానికి సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సొంత భవనం లేదనందున అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. అద్దె భవనం ఇరుకుగా ఉండటంతో పాటు కనీ స సదుపాయాలు లేనందున ప్రజల కోరిక మేరకు సబ్ ట్రెజరీ సొంత కా ర్యాలయ భవనం నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రూ.15లక్షల మంజూరు చేశారు. ఈ భవనం నిర్మాణానికి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2020లో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పూర్తి స్థాయిలో నిధులు మంజూరు కానందున పనులు పూర్తికాలేదు. ఈ విషయాన్ని అప్పటి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా మరో రూ.3.50లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులను విద్యుత్, బాత్‌రూంలు, మరుగుదొడ్లు, ఫర్నీచర్ మొదలగు పనుల కు వెచ్చించాల్సి ఉంది. నిధులు మంజూరై మూడేళ్లైనా ఈ పనులు పూర్తిచేయనందున ఈ భవనం నిరుపయో గంగా మారింది. దీంతో ట్రెజరీ కార్యాలయం ఇరుకుగా ఉన్న అద్దె భవనంలో కొనసాగుతోంది. ఈ అద్దె భవనంలో విలువైన డాక్యుమెంట్లు భద్రపర్చడానికి సరైన భద్రత లేకపోవడంతో పాటు మరుగుదొడ్లు కూడా లేవు. దీంతో కార్యాలయ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు వివిధ పనుల నిమిత్తం సబ్ ట్రెజరీ కార్యాలయానికి వచ్చే రిటైర్డు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం పూర్తయిన ట్రెజరీ కార్యాలయంలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో మౌలిక సదుపాయాలు సమకూర్చి కార్యాలయాన్ని ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సొంత భవనంలోకి మార్చాలి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సబ్ ట్రెజరీ కార్యాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిధులు మంజూరైనా పనులు పూర్తి చేయకపోవడం బాధాకరం. అధికారులు స్పందించి కార్యాలయంలో మౌలిక సదుపాయాలు సమకూర్చి అందుబాటులోకి తీసుకురావాలి.
- గోపగాని శ్రీనివాస్,తుంగతుర్తి

పేదలకు నిరంతరం అండగా ఉంటా


అర్వపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు

అర్వపల్లి, మద్దిరాల, నూతనకల్, ఆగస్టు 9: పేదలకు నిరంతరం అండగా ఉంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం అర్వపల్లిలో లచ్చీరాంతండాకు చెందిన గుగులోతు బిచ్చునాయక్‌కు రూ.60 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేసి మాట్లా డారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిండగానే నీటిని విడుదల చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, గుడిపెల్లి మధుకర్‌రెడ్డి, నసీర్‌గౌడ్, బైరబోయిన మహారాజు, సంతోష్, రామలింగయ్య, సైదులు, అల్వాల వెంకటస్వామి, కనుకు శ్రీనివాస్, ఉదయ్ పాల్గొన్నారు.

● రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే సామేలు అన్నారు. శుక్రవారం మద్దిరాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 33మందికి కల్యాణలక్ష్మి చెక్కులు, ఐదుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నూతనకల్, మద్దిరాల మండలాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి ఎందుకు తరలించలేదని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఏవో వికాస్‌పాటిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లుయాదవ్, సుమతివెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌యాదవ్, అశోక్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శ్యాంరెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

● నూతనకల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఎమ్మెల్యే సామేలు మొక్కలు నాటారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. నూతనకల్ నుంచి సంగెం వయా తిమ్మాపురం వరకు డబుల్ రోడ్ నిర్మాణానికి రూ.32కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించా నన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు, పీఏసీఎస్ ఛైర్మన్ జయసుధ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, వైద్యాధికారి అశ్రితరెడ్డి, సీహెచ్‌వో చరణ్‌నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థికసాయం

నూతన్‌కల్ మండల కేంద్రానికి చెందిన చెప్పులు కుట్టుకునే వ్యక్తి భిక్షంను చూసి ఎమ్మెల్యే సామేలు తన కాన్వాయ్‌ని ఆపారు. భిక్షంను పిలిచి ఆదాయ వివరాను ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

గిరిజనులు అన్నిరంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న డీటీడీవో శంకర్, నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 9: ఆదివాసీలు, గిరిజనులు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శంకర్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని గిరినగర్‌లోని గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. గిరిజన విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం తిరుపతిరావు, చంద్రశేఖర్, కే.కవిత, శాంతికుమార్, ప్రియాంక, బంజారా సంఘ నాయకులు లచ్చీరాం నాయక్, గిరిధర్‌రెడ్డి, నాగేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి;: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని తిరుమలగిరిలోని బీసీ బాలుర హాస్టల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఆదివాసీల వేషాధారణలో అలరించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి దామెర శ్రీను మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను కాపాడాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ లింగయ్య, ఉపాధ్యాయుడు మల్లయ్య పాల్గొన్నారు.


తిరుమలగిరిలోని బీసీ హాస్టల్‌లో ఆదివాసీల వేషధారణలో విద్యార్థులు

స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలి


గారకుంటతండా వద్ద ధర్నా చేస్తున్న రైతులు

గరిడేపల్లి, ఆగస్టు 9: సాగర్ నీరందక రైతులు ధర్నా చేస్తున్నా పట్టించుకోని అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గారకుంటతండా వద్ద రైతులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమకాల్వ 10వ బ్లాక్‌కు వారం రోజుల క్రితం నీరు వదిలినా, ఎల్9 పరిధిలోని గానుగుబండ, పరెడ్డిగూడెం, హనుమంతులగూడెం, కొండాయిగూడెం, గంగానగర్ గ్రామాల పొలాలకు నీరందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గారకుంటతండా వద్ద వంతెను నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాకాల పరమేష్, కడియాల అప్పయ్యానాగేశ్వరరావు, అంజిరెడ్డి, వీరయ్య, ఆంజనేయులు, నరసింహారావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సూర్యాపేట అర్బన్: పని ప్రదేశాల్లో మహిళలకు ఎటువంటి ఇబ్బం దులు కలిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సుధాకర్ పీవీసీ పైపుల కంపెనీ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. . మహిళలు 10మంది కంటే ఎక్కువ పనిచేసే ప్రాంతాల్లో ఇంటర్నల్ కంప్లైయింట్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో కిరణ్మయి, మహిళా సాధికారత కోఆర్డినేటర్ చైతన్య, సురేష్, రేవతి, వినోద్, తేజస్విని, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: సర్వాయి పాపన్నగౌడ్ జయంత్యుత్సవాల పోస్టర్‌ను ఁపట్టణంలోని టౌన్ హాల్‌లో మునిసిపల్ మాజీ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేశగాని నాగేశ్వరరావు, నర్సింహారావు, బంటు సైదులు, ఎలక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ పట్టణంలో ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషిచేస్తున్నారని టీపీసీసీ కార్యదర్శి అజీజ్‌పాషా అన్నారు.పట్టణంలోని కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి కొలతలు, బ్లూప్రింట్ తీసి సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కోట రామిరెడ్డి, సమ్మెట సుబ్బరాజు, ప్రిన్సిపాల్ ప్రియాంక, అధ్యాపకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మెండెం రమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబానికి టీఎస్‌జేఏ నాయకులు రూ.6,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.యాదగిరి, రాము, నాగరాజు, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శుక్రవారం శ్రీలక్ష్మీనృసింహుని నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలంశ్రీను అన్నారు. సీఐటీయూ ఆధ్వ ర్యంలో మఠంపల్లిలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ రన్‌మియా పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండలంలోని సోమారం ప్రభుత్వ పాఠశాలలో చార్లెట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ శేఖర్ సమకూర్చిన నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లను 100మంది విద్యార్థులకు ఎస్ఐ రవీంద్రనాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై శుక్రవారం గుడిబండలోని రైతు వేదికలో గ్రామ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీపీవో యాదగిరి మాట్లాడుతూ ఓటరు జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని బీఎల్వోలు, కంప్యూటర్ ఆపరేటర్లను ఆదేశించారు.

తిరుమలగిరి: మునిసిపాలిటీ పరిధిలోని అనంతారం ఎంపీపీఎస్ విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన దుస్తులను హెచ్‌ఎం చల్లగుండ్ల సోమయ్య అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, వెంకటరమణ పాల్గొన్నారు

తుంగతుర్తి: కాంగ్రెస్ పార్టీ 64వ జాతీయ యువజన కాంగ్రెస్ వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండా రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, చింతకుంట్ల వెంకన్న, అజయ్‌కుమార్, హరీష్, శంకర్, రంజిత పాల్గొన్నారు.

నూతన్‌కల్: ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరు(ఎస్) మండల విలేకరి బోయిండ్ల చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

● నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుతల వీరయ్య, దంతాల సంధ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్న మల్లయ్య, చూడి లింగారెడ్డి, బత్తుల సాయిల్, గుగులోతు సురేందర్‌నాయక్, జక్కి పరమేష్, రజిత పాల్గొన్నారు.

నూతన్‌కల్: మండలంలోని అలుగునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు పొడేటి లక్ష్మణ్ ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బంటు క్రాంతి, బంటు బద్రి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి, తిరుమలగిరి: జాజిరెడ్డిగూడెంలోరి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో 175మంది విద్యార్థులకు, తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.60 వేల విలువైన టీషర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని బండ్లగూడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గంట రవీందర్, ఎంఈవో బాలునాయక్, హెచ్‌ఎం రమణ, మంజుల, సోమయ్య, కృష్ణమూర్తి, పాక వీరేష్, దడిగల లింగయ్య అభ్యుదయ కమిటీ సభ్యులు పి.లక్ష్మయ్య, సిహెచ్ సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేశారు..

● ఇంట్లోకి మురుగునీరు వస్తోందని ఆగ్రహం

● రోజంతా విద్యుత్ లేక తండావాసుల ఇబ్బందులు


ట్రాన్స్‌ఫార్మర్‌కు వేసిన తాళం

నేరేడుచర్ల, ఆగస్టు 9: తన ఇంట్లోకి మురుగునీరు వస్తోందని, ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆగ్రహంతో ఓ వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేసి తాళం వేశాడు. దీంతో విద్యుత్ లేక తండాలో ప్రజలు రోజంతా ఇబ్బందులు పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండలం పులగంబండ తండా పంచాయతీ పరిధిలోని జగనాతండా గ్రామంలో రమావత్ శివ ఇంట్లోకి నెల రోజుల నుంచి గ్రామంలోని మురుగునీరు వెళుతోంది. ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడంలేదనే ఆగ్రహంతో తండా శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శివ శుక్రవారం ఉదయం బంద్ చేసి తాళం వేశాడు. దీంతో తండాలో ఉదయం నుంచి విద్యుత్ లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ ఘటనపై గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వచ్చారు. బలవంతంగా తాళం తీస్తే విద్యుత్ తీగలు పట్టుకుంటామని శివ బెదిరించడంతో పోలీసులు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు. లైన్‌మన్ సైదులును ఏఈ పంపి ట్రాన్స్‌ఫార్మర్ తాళం తీయాలని చెప్పాడు. లైన్‌మన్ సైదులు శుక్రవారం రాత్రి శివతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని, ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్ తాళం తీయాలని కోరారు. చివరికి తాళం తీసేం దుకు శివ అంగీకరించడంతో వివాదం ముగిసింది. రాత్రి పూట గ్రామస్థులు ఇబ్బందులు పడకూడదని తాళం తీశానని శివ తెలిపాడు. తన సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరాడు.

స్వచ్ఛ మునిసిపాలిటీకి సహకరించాలి

తిరుమలగిరి, ఆగస్టు 9: స్వచ్ఛ మునిసిపాలిటీకి అధికారులు, ప్రజలు సహకరించాలని మునిసిపల్ ఛైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మునిసిపల్ కార్యాలయంలో పట్టణ ఆరోగ్య పారిశుధ్య కమిటీతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. వార్డుల్లో మురుగు నీటి నిల్వలు, మంచినీటి పైపులైన్ల లీకేజీలు లేకుండా చూడాలన్నారు. సమావే శంలో మునిసిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సీహెచ్‌వో బిచ్చునాయక్ అన్నారు. 'స్వచ్ఛదనం.. పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, వైద్య సిబ్బంది సరస్వతి, వాసిత, శ్రీనివాస్, రోజ, యాదమ్మ, శైలజ పాల్గొన్నారు.

కోదాడ రూరల్: మండల కేంద్రంలో -ఎంపీడీవో గిరిబాబు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, ధర్మయ్య, ఆరోగ్య సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తుంగతుర్తి: సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్ అన్నారు. మండలంలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులు, పచ్చదనం, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సునీతారాణి, సిబ్బంది సోమన్న, రజిత, నాగమణి, కార్యదర్శి రమేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం: మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. సిబ్బందిలో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలను సిబ్బందితో కలిసి ఎస్ఐ తొలగించి పండ్ల మొక్కలు నాటారు. ఈటూరు గ్రామంలోని సంపద వనంలో ఎంపీవో కె.మారయ్య, ఏపీఎం రవి కూలీలతో కలిసి మొక్కలు నాటారు. .ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రాములు, కానిస్టేబుల్స్ నారయణరెడ్డి, రవిందర్, డ్రైవర్ వీరునాయక్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో పెరిగే భూసారం

సూర్యాపేటరూరల్, ఆగస్టు 9: ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరుగుతుందని కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇమాంపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఏర్పాటుచేసిన అవగహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డి.నరేష్, ఆదర్శ్, ఆకుల నరేష్, మాజీ సర్పంచ్ ఉపేందర్, రైతులు చాకిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండయ్య, రాములు, అగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.,

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

గరిడేపల్లి, ఆగస్టు 9: మండలంలో శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. ఎస్ఐ సైదులు, స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన రేఖ వెంకటేశ్వర్లు బైక్‌పై హుజూర్‌నగర్ వెళుతుండగా, గరిడేపల్లి మండలం రాయినిగూడెం శివారులో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో వెంకటేశ్వర్లుకు తలకు, కాలుకి తీవ్రమైన గాయాలు కావడంతో, స్థానికులు ఆయనను 108అంబులెన్సులో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి సూర్యాపేట ఏరియా ఆస్పతికి పంపారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. వెంకటేశ్వర్లు అన్నయ్య జానకి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

● గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట వద్ద బైక్ అదుపుతప్పి కిందపడటంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన మలిగిరెడ్డి కోటిరెడ్డి బైక్‌పై హుజూర్‌నగర్ నుంచి స్వగ్రామం నేరేడుచర్ల వెళుతుండగా అప్పన్నపేట వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కోటిరెడ్డిని కుటుంబ సభ్యులు ప్రైవేటు అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సైదులు తెలిపారు.

పేట వాసికి డాక్టరేట్


సునీత

సూర్యాపేటఅర్బన్, ఆగస్టు 9: జిల్లా కేంద్రానికి చెందిన పులి సునీతకు ఉత్తరప్రదేశ్‌లోని మోనాడ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. సునీత నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. 'ఎక్స్‌ప్లోరింగ్ ది ఎథనోమెడిసినల్ విస్డమ్ ఆఫ్ ఫోర్‌ట్రైబల్ కమ్యూనిటీస్' అనే అంశంపై డాక్టర్ దేవేందర్‌కుమార్ పర్యవేక్షణలో సునీత చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.